# Strict action against those who cheat farmers : CP DS Chauhan





## "Establishment of special task force teams under the Commissionerate to prevent fake seeds"

## Special coordination meeting of Rachakonda CP with Agriculture Department officials on the measures to be taken on supply and sale of fake seeds

**(Capital Information)**

**Hyderabad,** May 23 : Rachakonda Commissioner Mr. DS Chauhan IPS held a special coordination meeting with the officials of the Agriculture Department on measures to be taken to curb the supply, purchase and sale of fake seeds in the jurisdiction of Rachakonda Commissionerate. On this occasion, the Commissioner said..He warned that strict action will be taken against those who cheat the farmers by selling fake seeds, fertilizers and substandard insecticides in Rachakonda Commissionerate as per the orders of the Telangana State Government.

The commissioner said that they will provide full cooperation to the agricultural officials on behalf of Rachakonda Police Commissionerate in the fight against fake seeds.

He said that the PD Act will be registered against the sellers of fake seeds and so far PD Act has been registered against 14 people in the Rachakonda Commissionerate in the last five years for participating in activities like sale and supply of fake seeds.



He said that people should also be alert about fake seeds and police should inform them. It is mentioned that the seed packets should be bought only after checking the authorized information and logo hologram on the seed packets. Farmers have been advised to buy only the seeds of leading companies certified by the Agriculture Department officials and to keep the bills taken from traders carefully so as not to incur losses.

Special task force teams have been appointed to prevent fake seeds and they have been directed to conduct raids on fake seed and fertilizer shops in coordination with the agriculture officials. The Commissioner suggested that special attention should be given to early detection of counterfeit seeds, fertilizers, substandard pesticides, primary contact from where they are being supplied, etc.

Police officials conducted surprise raids on fertilizer shops in various police stations under Rachakonda Commissionerate and instructed the officials to conduct a thorough inspection of each shop and register legal cases against anyone selling fake seeds and substandard fertilizers. He said that the people should inform the police about the details of those who come to sell cotton seeds at a low price but not any other seeds. Every farmer has been asked to be vigilant about fake seeds and if they have any prior information about fake seeds, they should immediately call 100 and give the information.

Agriculture Officers of Yadadri Bhongiri, Malkajigiri-Medchal, Rangareddy districts and other staff participated in this program.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- విత్తనాలు కొని రశీదు జాగ్రత్తగా ఉంచుకోండి
- వ్యవసాయ శాఖ సమన్వయంతో నకిలీలకు చెక్
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ డీఎస్ చౌహాన్

సిటీబ్యూరో, మే 23 (నమస్తే తెలంగాణ): నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ హెచ్చరించారు. నకిలీ విత్తనాల సరఫరా, క్రయ విక్రయాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వ్యవసాయ శాఖ అధికారులతో మంగళవారం ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, ఎరువులు, నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ విత్తనాల కట్టడిలో వ్యవసాయ అధికారులకు, రాచకొండ పోలీసుల తరఫున పూర్తి సహకారం అందిస్తామని కమిషనర్ తెలిపారు. నకిలీ విత్తనాలను అమ్మేవారిపై పీడీ యాక్టులు నమోదు చేస్తామని, గత ఐదేళ్లలో 14 మందిపై పీడీయాక్టు నమోదు చేశామన్నారు. ప్రజలు కూడా నకిలీ విత్తనాల విక్రయాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విత్తనాల ప్యాకెట్ల మీద అధీకృత సమాచారం, లోగో హోలోగ్రామ్ వంటి వాటిని పరిశీలించి కొనాలన్నారు. రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు ధృవీకరించిన ప్రముఖ కంపెనీల విత్తనాలు మాత్రమే కొనుగోలు చేసి, బిల్లులు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను నియమించామని, వారు వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నకిలీ విత్తనాలు, ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, నాసిరకం పురుగుల మందులను ముందుగా గుర్తించడం, అడ్డుకోవడం, కట్టడి చేయడం, ఎక్కడి నుంచి సరఫరా చేస్తున్నారనే ప్రైమరీ కాంటాక్ట్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సీపీ ఆదేశించారు. తక్కువ ధరకు పత్తి విత్తనాలు కానీ.. ఇతర విత్తనాలు ఇస్తామని మాయమాటలు చెప్పి విక్రయించడానికి వచ్చే వారి వివరాలను పోలీసులకు ఇవ్వాలని సీపీ సూచించారు. అలాంటి సమాచారాన్ని డయల్ 100కు ఫోన్ చేసి చెప్పాలని సీపీ కోరారు. ఈ సమావేశంలో యాదాద్రి- భువనగిరి, మల్కాజిగిరి- మేడ్చల్, రంగారెడ్డి జిల్లా అగ్రికల్చర్ అధికారులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## విత్తనాల తయారీ కంపెనీలో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

ఘట్‌కేసర్ రూరల్, మే 23: రైతులకు నాణ్యత కలిగిన విత్తనాలను అందించాలనే ప్రభుత్వ విధానంలో భాగంగా మండల పరిధి కొర్రెములలోని విత్తనాల తయారీ కంపెనీలో రాష్ట్ర స్థాయి విత్తన టాస్క్‌ఫోర్స్ అధికారుల బృందం మంగళవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. కొర్రెముల పంచాయతీ పరిధిలోని కార్తికేయ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో రాష్ట్ర స్థాయి విత్తన టాస్క్‌ఫోర్స్ ఏడీఏ సుధాకర్‌బాబు నేతృత్వంలో తనిఖీలు నిర్వహించారు. రైతులకు నాణ్యత కలిగిన విత్తనాలు అందించాలన్న లక్ష్యంతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విత్తన తయారీ కంపెనీలతో పాటు విత్తనాలు అమ్మే దుకాణాలలో తనిఖీలు ఉంటాయన్నారు. ఎవరైనా కల్తీ విత్తనాలు తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కల్తీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటీ సీఐ జేమ్స్‌బాబు, సర్టిఫికేషన్ అధికారి మహేశ్ బాబు, మండల వ్యవసాయాధికారి ఎంఏ బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే పీడీ యాక్ట్

## నకిలీ విత్తనాల నివారణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు : సీపీ డీఎస్ చౌహాన్



**నవతెలంగాణ-హయత్‌నగర్**

రైతే దేశానికి వెన్నెముక.. రైతు లేనిదే దేశం లేదని.. వారిని మోసం చేస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ హెచ్చరించారు. నకిలీ విత్తనాల సరఫరా, క్రయ విక్రయాలపై తీసుకోవాల్సిన చర్యలపై వ్యవసాయ శాఖ అధికారులతో మంగళవారం రాచకొండ సీపీ ఎల్బీనగర్‌లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాచకొండ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలను, ఎరువులు, నాసిరకం పురుగుల మందులను అంటగట్టి రైతులను మోసం చేస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. నకిలీ విత్తనాల కట్టడిలో వ్యవసాయ అధికారులకు కమిషనరేట్ తరపున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. నకిలీ విత్తనాల అమ్మకం, సరఫరా వంటివి చేసినందుకు కమిషనరేట్ పరిధిలో ఐదేండ్లలో 14 మందిపై పీడీ యాక్ట్ నమోదు చేశామని తెలిపారు. రైతులు విత్తనాల ప్యాకెట్ల మీద అధీకృత సమాచారం, లోగో వంటి వాటిని బాగా పరిశీలించాకే కొనాలని సూచించారు. రైతులు నష్టపోకుండా వ్యవసాయశాఖ అధికారులు ధ్రువీకరించిన ప్రముఖ కంపెనీల విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని, వ్యాపారస్తుల నుంచి తీసుకున్న బిల్లులు కూడా జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించామని, వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నకిలీ విత్తన, ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ఎవరైనా తక్కువ ధరకు పత్తి విత్తనాలు కానీ మరేదైనా విత్తనాలు ఇస్తామని మాయమాటలు చెబితే వారి వివరాలను ప్రజలు పోలీసులకు చెప్పాలని కోరారు. నకిలీ విత్తనాల గురించి ఎటువంటి ముందస్తు సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100కి కాల్ చేసి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ, యాదాద్రి, మల్కాజిగిరి- మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు